**సాంఘిక శాస్త్రం**

**(తెలుగు మీడియం)**

**పార్ట్ మరియు**

**సమయం : 3.15 గం,, 10 వ తరగతి మార్కులు : 80**

**సూచనలు :-**

1) ప్రశ్న పత్రాన్ని బాగా చదివి అవగాహనా చేసుకోవాలి.
2) మీకివ్వబడిన సమాధాన పత్రంలో పార్ట్ - ఎ లో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
3) మీకివ్వబడిన పటమును పార్ట్ - ఎ జవాబు పత్రానికి జతచేయండి.
4) పార్ట్ - బి కి చెందినా ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలో సూచించిన స్థలంలో రాసి సమాధాన పత్రానికి జతపరచండి.
5) పార్ట్ - ఎ లో మూడు సెక్షన్ లు , , ఉన్నాయి.
6) ప్రతి సెక్షన్ లో ఇచ్చిన సూచనలు పాటించి సమాధానాలు రాయండి.

**పార్ట్ - ఎ**

**సమయం :- 2.45 గం,, మార్కులు : 60**

**సెక్షన్ - 6X2=12**

**సూచనలు :-**

i) ఈ సెక్షన్ లో గ్రూప్ - ఎ ,గ్రూప్ – బి అనే రెండు భాగాలున్నాయి .
ii) ప్రతి గ్రూప్ లోని ఆరు ప్రశ్నల నుండి మూడు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
iii) ప్రతి ప్రశ్నకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.
iv) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

## గ్రూప్ – ఏ

1) గంగ – సింధూ నది మైదానంలో జనసాంద్రత ఎక్కువ ఉండటానికి కారణాలను తెలపండి.
2) జలసింధి గ్రామ ప్రజలు తమ ఊరి నుండి తరలి వెళ్ళటానికి ఎందుకు తిరస్కరించారు.
3) ప్రస్తుత ప్రజా పంపిణి వ్యవస్థ పనితీరును మెరుగుపరచడానికి నీవు సూచించే చర్యలు తెలుపుము.
4) పర్యావరణ పరిరక్షణ గురించి ఏవేని రెండు నినాదాలు రాయండి.
5) అభివృద్ధిని కొలవడానికి గల వివిధ సూచనలు ఏవి ? వాటిలో నీవు దేనితో ఏకిభవిస్తావు ?
6) తుంగభద్ర నది ప్రాంతంలో నీటి వినియోగం గురించి వివరింపుము.

–

7) క్రింద ఇవ్వబడిన పట్టికను విశ్లేషిస్తూ పేరా రాయండి

| సంవత్సరం దేశం | 1933 | 1934 | 1935 | 1936 | 1937 | 1937 |
|---|---|---|---|---|---|---|
| **బ్రిటన్** | 455 | 480 | 595 | 846 | 1263 | 1817 |
| **జర్మని** | 253 | 299 | 381 | 2600 | 3600 | 4400 |

8) భారత జాతీయ సైన్యం భారత స్వాతంత్ర్యం కోసం ఎలా పోరాడిందో వివరించండి.
9) పెద్ద మనుషులు ఒప్పందంలోని ఏవేని నాలుగు అంశాలు పేర్కొనండి.
10) భోపాల్ గ్యాస్ దుర్ఘటన వాళ్ళ కలిగిన నష్టాలను రాయండి.
11). శేషన్ సిపారస్సులు ఏవి ?
12) ఏకీకృత రాజ్యాంగంలోని రెండు ముఖ్య లక్షణాలు ఏవి ?

## సెక్షన్ – II

**4X4=16**

**సూచనలు :-**

i) ఈ సెక్షన్ లో మొత్తం ఎనిమిది ప్రశ్నలుంటాయి. ఏవైనా నాలుగు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు 4 నుంచి 5 వాక్యాలలో సమాధానం రాయండి.

iii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.


13) శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే కారణాలను పేర్కొని , ఎవైన రెండింటిని వివరించండి.

14) ఎన్నికల నియమావళి సక్రమంగా అమలు జరుపుటకు కొన్ని సూచనలు రాయండి.

15) భారతదేశ పటం గీసి ఏవేని రెండు ద్వీప కల్ప నదులను గుర్తించండి.

16) క్రింది పై చార్టు పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

మూడు రంగాల ఉపాధి వాటా 2011 – 12




17) మీ ప్రాంతంలో ప్రజా పంపిణి వ్యవస్థ సక్రమ అమలుకు సంబంధిత అధికారికి ఒక లేఖ రాయండి.

18) పెద్ద మనసుల ఒప్పందంలోని ఏవేని నాలుగు అంశాలను పేర్కొనండి.

19) అభ్యర్థుల ప్రవర్తనా నియమావళిలోని ముఖ్యమైన అంశాలు ఏవి ?

20)పర్యావరణ పరిరక్షణకు ఏవేని కొన్ని సూచనలు రాయండి.

## సెక్షన్ – III


## గ్రూప్ – ఏ

21)హిమాలయాలు ప్రస్తుతం ఉన్న స్థానంలో లేకపోతే , భారత ఉపఖండం శీతోష్ణస్థితులు ఎలా ఉండేవి ?

22)క్రింద పేరా గ్రాఫ్ ను చదివి వ్యాఖ్యానించుము .

గత 50 సంవత్సరాలలో అభివృద్ధి చెందినదేశాలలో పారిశ్రామిక రంగం నుండి సేవల రంగానికి ప్రాధాన్యత మారుతోంది. మొత్తం ఉత్పత్తిలో సేవారంగం ప్రముఖ స్థానంలో ఉంది పని చేసే వాళ్ళల్లో కూడా ఇప్పుడు ఎక్కువ మంది సేవాల రంగలో ఉపాధి పొందుతున్నారు . ఉత్పాదక కార్యకలాపాలలో అధిక భాగం ఇప్పుడు వస్తువుల ఉత్పత్తి కాకుండా సేవలు అందించడంలో ఉన్నాయి .

23)క్రింద ' పై ' గ్రాఫ్ ను పరిశీలించి విశ్లేషించండి . స్థూలదేశీయోత్పతిలో వివిధ రంగాల వాటా



24)భారత దేశ పటంలో క్రింది వానిని గుర్తించండి.

1) భారత ప్రామణినిక రేఖాంశం
2) ఇందిరా పాయింట్
3) జైపూర్
4) సింధూనది

25)జర్మనీలో నాజీజం ప్రాబల్యం పెరగడానికి దారితీసిన పరిస్థితులేవి ?

26)ఈ క్రింది కాల పట్టికను పరిశీలించి ,ప్రశ్నలకు జవాబులు రాయండి.

కాలపట్టిక

| | |
|---|---|
| మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభం | 1914 |
| రష్యా విప్లవం | 1917 |
| మొదటి ప్రపంచ యుద్ధ ముగింపు | 1918 |
| వర్సేయిల్స్ ఒప్పందము | 1919 |
| నానాజాతి సమితి ఏర్పాటు | 1919 |
| జర్మనీలో హిట్లర్ ప్రారంభం | 1933 |
| రెండవ  ప్రపంచ యుద్ధ ప్రారంభం | 1939 |
| రష్యాపై జపాన్ దండెత్తడం | 1942 |
| ఐక్యరాజ్యసమితి ఏర్పాటు | 1945 |
| రెండవ  ప్రపంచ యుద్ధ ముగింపు | 1945 |

a) మొదటి ప్రపంచ యుద్ధం ఏ ఏ సంవత్సరాల మధ్య జరిగింది.
b) మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పాటు అయిన సంస్థ ఏది.

c) రెండవ ప్రపంచ యుద్ధానికి కారణం ఎవరు ?

d) రెండవ ప్రపంచ యుద్ధం ఏ ఏ సంవత్సరాల మధ్య జరిగింది.

27)కింది పట్టికను పరిశీలించి , విశ్లేషించండి .

1952, 1962 ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు గెలుచుకున్న స్థానాలు.

| క్ర. సం | రాజకీయ పార్టీ | 1952 | 1962 |
|---|---|---|---|
| 1 | భారత జాతీయ కాంగ్రెస్ | 364 | 361 |
| 2 | భారత కమ్యూనిస్ట్ పార్టీ | 16 | 29 |
| 3 | స్వతంత్రులు | 37 | 20 |
| 4 | సోషలిస్ట్ పార్టీ | 12 | 06 |
| 5 | ఇతరులు | 38 | 27 |

28)ప్రపంచ పటంలో ఈ క్రింది వానిని గుర్తించండి .

1) ఈజిప్ట్ 2) ఇంగ్లాండ్ 3) పోర్చుగల్ 4) న్యూడీల్ ప్రకటించిన దేశం .

www.sakshieducation.com

# పార్ట్ - బి

**సమయం : 30 ని..లు** **మార్కులు : 20**

**సూచనలు :-**

1. అన్ని ప్రశ్నలకు సమాధానలు రాయండి .
2. ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిననాలుగు సమాధానలలో సరైన సమాధానం ఎన్నుకొని , దానిని సూచించి అక్షరమును ( ...) బ్రాకెట్లలో పెద్ద అక్షరములలో (CAPITAL LETTER) రాయండి.
3. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు .
4. సమాధానాలు ప్రశ్నపత్రంలోనే వ్రాయండి.
5. దిద్దబడిన, కొట్టివేసి రాసిన లేదా చెరిపేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వబడవు.

-----------------------------------------------------------------

1) రసాయనిక , ఎరువులు , పురుగుల మందులు వాడకం నిషేదించిన రాష్టం. ( )

A) కేరళ

B) కర్ణాటక

C) మహారాష్ట్ర

D) సిక్కిం

2) భారత ప్రామాణిక కాలమానం గ్రీన్ విచ్ ప్రామాణిక కాలానికి ఎంత తేడా ఉంది. ( )

A) 5 ½ గంటల ముందు

B) 5 ½ గంటల వెనుక

C) 12 గంటలు

D) 5 గంటలు

3) హిమాచల్ ప్రదేశ్ లో అధిక అక్షరాస్యతకు కారణం కానిది . ( )

A) విద్య ఉచితం లేదా తల్లిదండ్రులకు నామ మాత్ర ఖర్చు

B) కనీస సౌకర్యాలు కల్పించడం

C) ఉపాధ్యాయుల నియామకం చేయడం

D) పాఠశాలలో కఠిన శిక్షలు

4) ఇది వ్యవస్థీకృత రంగం యొక్క లక్షణం కాదు . ( )

A) నిర్ధారిత పని గంటలు ఉంటాయి

B) శ్రమ దోపిడీ ఉంటుంది

C) నిర్ధారిత జీతాలు ఉంటాయి

D) వేతనాలతో కూడిన సెలవులు ఉంటాయి

5) నస్ బంది అనగా . ( )

A) అధిక సంతానం నిషేదం

B) పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేదం

C) మత్తుపానియాల నిషేదం

D) చెట్లను నరకడం నిషేదం

6) జర్మన్ పదము ట్రేడ్ యొక్క అర్థం ( )

A) వాణిజ్యం

B) ట్రాక్

C) ఋతుపవనం

D) జేమ్ స్ట్రీమ్

7) భారత ఆహార సంస్థ ఇది చేస్తుంది ( )

A) ఆహార ధాన్యాల కొనుగోలు

B) కనీస మద్దతు ధర ప్రకటన

C) రైతులకు విత్తనాల సరఫరా

D) వ్యవసాయానికి నిధుల కేటాయింపు

www.sakshieducation.com

8) సైలెంట్ స్ప్రింగ్ అన్న పుస్తకము దీనికి సంబందిచినది ( )

A) వాడకం వాళ్ళ కలిగే ప్రభావములు

B) నీటి కాలుష్యముకు గల కారణములు

C) రసాయనిక మందుల వాడకం వలన కలిగే ప్రభావము

D) పర్యావరణ పరిరక్షణ

9) ద్వీపకల్ప పీఠభూమి ప్రత్యేక లక్షణం ( )

A) ఎర్రనేలలు

B) నల్ల నెలలు

C) ఒండ్రు నెలలు

D) లాతరైట్ నెలలు

10) గనుల తవ్వకం ఈ రంగానికి చెందినది ( )

A) వ్యవసాయం

B) పరిశ్రమలు

C) సేవలు

D) పైవన్నీ

11) తెలంగాణా సాయుధ పోరాటానికి సంబంధం లేనిది ( )

A) రైతుల రుణాలు మాఫీ

B) వెట్టి చాకిరి నిర్మూలన

C) దున్నే వాడికే భూమి

D) హైదరాబాదును హిందూ రాజ్యంగా మార్చడం

12) మణిపూర్ రాష్ట్రంలో మొదలైన ఉద్యమం ( )

A) తెభాగ ఉద్యమం

B) మే నాలుగు ఉద్యమం

C) గ్రీన్ పీస్ ఉద్యమం

D) మైరాపైబీ ఉద్యమం

www.sakshieducation.com

13) భారతదేశంలో ఈ మధ్య కాలం ప్రజాస్వామ్యానికి పరీక్షా కాలం వంటిది ( )

A) 1960 – 1970
B) 1975 – 1985
C) 1985 – 1995
D) 1995 – 2000

14) భారతదేశం రాజకీయ పార్టీ విధానం ( )

A) ఏకపార్టీ విధానం

B) బహుళ విధానం

C) ద్విపార్టీ విధానం

D) పార్టీ రాహిత విధానం

15) భారతదేశపు ప్రధాన ఎన్నికల కమిషనర్ ( )

A) సునిల్ అరోరా

B) . ఖురేషి

C) . శేషన్

D) . రమాదేవి

16) 1949 నవంబర్ 26 ప్రత్యేకత ( )

A) రాజ్యాంగం అమలులోకి రావడం

B) భారతదేశానికి స్వాతంత్ర్యం రావడం

C) రాజ్యాంగం ఆమోదించడం

D) ముసాయిదా సంఘం ఏర్పడడం

17) ' చేయండి లేదా చావండి ' అనే నినాదం దీనికి సంబంధించింది ( )

A) సహాయ నిరాకరణ ఉద్యమం

B) క్విట్ ఇండియా ఉద్యమం

C) ఖిలాఫత్ ఉద్యమం

D) శాసనోల్లంఘన ఉద్యమం

18)తెభాగ ఉద్యమం చేసినవారు ( )

A) చిన్న , పేద రైతులు

B) జమిందారులు , భూస్వాములు

C) ప్రభుత్వ ఉద్యోగులు

D) సిపాయిలు

19)రెండవ ప్రపంచ యుద్ధానికి గల తక్షణ కారణం ( )

A) తీవ్ర జాతీయవాదం

B) హిట్లర్ పోలాండ్ పై దండెత్తడం

C) సైనిక వాదం

D) ఫెర్డి నాండ్ మరియు సోఫియ మరణం

20)మార్షల్ ప్రణాళికను అమెరికా ఈ దేశాల ఆర్థిక పునరుద్ధరణకు ఏర్పాటు చేసింది ( )

A) ఇటలీ మరియు ఫ్రాన్స్

B) ఆస్ట్రియా మరియు ఇంగ్లాండ్

C) జర్మనీ మరియు జపాన్

D) నార్వే మరియు స్వీడన్

www.sakshieducation.com